పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆంధ్రప్రదేశ్)
Mission for Elimination of Poverty in Municipal Areas
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి:
శ్రీ. పి . చిన్నతాతయ్య
మిషన్ డైరెక్టర్
ఎ పి మెప్మా
గుంటూరు.

వరకు:
అందరు పధక సంచలకులకు,
మరియు పధక ఆధికారి వి.ఎం.సి,
ఎ పి మెప్మా,
ఆంధ్ర ప్రదేశ్.

**లెటర్. ఆర్.ఓ.సి. నెం. సి.. 229/2015-16/ సి..ఐ. తేది: 28 -12-2016.**

విషయం : ఎ పి మెప్మా – జన్మభూమి టీమ్ – 2017 జనవరి 2 వ తేది నుండి జరుగు జన్మభూమి కార్యక్రమములో పెట్టుబడినిధి – 1 వ మరియు 2 వ విడతలులో మంజూరు అయిన విషయం గురించి స్వ. స. సం. వారీగా సభ్యులకు మంజూరు అయిన విషయం తెలియజేయుట - ఆదేశములు జారీ చేయడమైనది.

సూచిక : లెటర్. ఆర్.ఓ.సి. నెం. సి.. 229/2015-16/ సి..ఐ. తేది: 18-112-2016.

>>>o<<<

పైన కనపరచిన సూచికలో సి. ఓ. లు, టి.యమ్.సి లు మరియు ఇతర ప్రాజెక్ట్ సిబ్బంది అందరు పెట్టుబడి నిధి మొదటి మరియు రెండవ విడత ఉత్తర్వులు, పి.ఆర్.పి. లాగిన్ నుంచి స్లమ్ వారిగా డౌన్ లోడ్ చేసుకొని, ఆ నకళ్లను ప్రతి స్వయం సహాయక సంఘానికి ప్రజా ప్రతినిధుల సమక్షంలో స్లమ్ వారీగా ఇవ్వాలి అని ఆదేశించి యున్నది.

మొదటి విడత పెట్టుబడినిధి అయిన వివరములు మరియు విడుదలకాని కారణములను తెలియచేయుటకు 2016 నవంబర్ నెలలో ఒక వెబ్ అప్లికేషను కూడా ఇవ్వబడియున్నది. ఇంతవరుకు సదరు వెబ్ అప్లికేషను నందు ఎవరు కూడా పూర్తి వివరములను పొందుపరచలేదు. కావున ఈ క్రింది మార్గదర్శకములను ఇవ్వడమైనది.

(PTO)

తేది 29-12-2016 నుంచి పైన తెలియచేసియున్న వెబ్ అప్లికేషను నందు వివరములను అప్ లోడింగ్ ను వేగవంతము చేయాలి.

ముఖ్యంగా 2017 సం. January 2 వ తేది నుండి ప్రారంభమయ్యే జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రతి స్లమ్ పరిధిలో లేదా జన్మభూమి జరుగు వార్డ్ సభలలో ఆ వార్డ్/స్లమ్ కి సంబందిచి అన్ని స్వయం సహాయక సంఘాలకు మొదటి విడుతలో ఎంత మంజరు అయినది అలాగే రెండో విడత మంజరు వివరాలు చదివి వినిపించాలి, అలాగే రెండో విడతకు గాను ఒక మంజరు ఉతర్వు కూడా ప్రతి సంఘానికి వెళ్ళేటట్లు పధక సంచాలకులు జాగ్రత్త వహించాలి.

ఎవరైనా అర్హత కలిగి వుండి పెట్టుబడినిధి రాకుంటే, వివరాలు సేకరించి మెప్మా ప్రధాన కార్యాలయము, గుంటూరు కు పంపవలెను, ఈ విషయంలో పధక సంచాలకులు తగు చర్యలు తిసుకోగలరు.

మిషన్ డైరెక్టర్ తరుపున

28/12/2016

29/12/16
SMC BZJ